


# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్



శనివారం | 12 | ఆగస్టు | 2023 | పేజీలు : 9


# ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే కళ్యాణలక్ష్మి

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**101 మంది లబ్ధిదారులకు రూ. 1.01 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ**



**ఖమ్మం, ఆగస్టు 11(మనం బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను విడివోస్ కాలని క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే పెద్ద వ్యాపారస్తుల వద్ద అప్పు చేసి పెళ్లి చేయాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ ఆడపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు అండగా, కళ్యాణలక్ష్మి రూపంలో మొదటగా రూ. 50,000 నుంచి మొదలు పెట్టి, రూ.75,000, నేడు లక్ష నూట పదహారు రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇదే క్యాంపు కార్యాలయంలో 300 మంది బిసి లకు ఒక్కొక్కరికి రూ. లక్ష అందజేశామని, రానున్న నెల రోజుల్లో దళితులకు దళిత బందు పథకం ద్వారా రూ.10 లక్షలు ఇవ్వనున్నామని వివరించారు. వేల మందికి ఈ కార్యాలయం వివిధ సంక్షేమ పథకాల ద్వారా కొన్ని కోట్ల రూపాయలు పంపిణి చేశామని, ఇది మాకు దేవాలయం తో సమానం అని అభివర్ణించారు. ఒకప్పుడు మహిళలు బిందెలు పట్టుకుని రోడ్ల మీద వీధి నల్లాల వద్ద 2లో..

# రెవిన్యూ అంశాలను పెండింగ్‌లో ఉంచొద్దు

**58 జిఓ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి**

**గృహలక్ష్మి పథకానికి 78467 దరఖాస్తులు**

**తహశీల్దార్ల సమీక్షా సమావేశంలో కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం, ఆగస్టు 11(మనం బ్యూరో):** రెవిన్యూ సంబంధ అంశాలపై పెండింగ్ లేకుండా తహశీల్దార్లు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో తహశీల్దార్లతో జీవో 58, 59 అమలు, గృహలక్షి పథక దరఖాస్తుల పరిశీలన, సాంఘీక సంక్షేమ స్థలాల పట్టాల పంపిణీ, ధరణి మాడ్యూల్ కి సంబంధించి దరఖాస్తుల పరిష్కారం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. జీవో 58 క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వే నెంబర్ల ప్రకారం గూగుల్ ఎర్త్ లో టైం ఇమేజ్ డౌన్లోడ్ చేయాలని, ఆ ప్రకారం ఎప్పటి నుంచి పొజిషన్లో ఉన్నది చూడాలన్నారు. రోజువారి తనిఖీల లక్ష్యాలు పెట్టుకొని త్వరగా పరిశీలన పూర్తి చేయాలన్నారు. జీవో 59 ద్వారా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి, మొదటి విడతలో జారీచేసిన నోటీసులకు గాను డిమాండ్ మొత్తం వసూలుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. రెండో విడత డిమాండ్ నోటీసుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని, డిమాండ్ త్వరగా చెల్లించేలా అవగాహన చేయాలని అన్నారు. గృహలక్షి పథకం క్రింద ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించి 11150, పాలేరుకు సంబంధించి 13712, సత్తుపల్లి కి సంబంధించి 19192, మధిర కు సంబంధించి 16138, వైరా కు సంబంధించి 16295, ఇల్లందు నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని కామేపల్లి మండలంలో 1979, మొత్తంగా 78467 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. అన్ని దరఖాస్తులు క్రోడీకరించి, ఎక్సెల్ షీట్ లో దరఖాస్తుదారుల వివరాలతో వెంటనే జాబితా తయారుచేయాలని తెలిపారు. సాంఘీక సంక్షేమ ఇండ్ల స్థలాలకు సంబంధించి పట్టాల పంపిణీకి చర్యలు వేగం చేయాలన్నారు. గుర్తించిన గ్రామాల్లో ప్లాట్లను అర్హులకు అందజేయాలన్నారు. ధరణి మాడ్యుళ్లకు సంబంధించి ఫార్మాట్ లు 2లో..

# తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన

**విసి లో పాల్గొన్న కలెక్టర్ , ఎస్పీ**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 11 (మనంప్రతినిధి) :** తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు . శుక్రవారం హైదరాబాదు నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , డిజిపి అంజనీకుమార్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులతో ( ఎస్సిఎ ) చేపట్టిన పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10 కోట్ల 25 లక్షలతో 24 పనులు చేపట్టినట్లు వివరించారు . వీటిలో రెండు పనులు జిల్లా వైద్యశాఖ , 8 పనులు గిరిజన ఇంజనీరింగ్ విభాగం , 3 పనులు ఆసుపత్రుల సమన్వయ అధికారి , 2 పనులు జిల్లా విద్యాశాఖ , ఒక పని భద్రాచలం ఇరిగేషన్ బ్రాంచి , 4 పనులు భద్రాచలం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం , 2 పనులు టిఎంఎస్ఐడిసి , ఒక పని మిషన్ బగీరథ ( గ్రిడ్ ) య ఒక పని మిషన్ బగీరథ ( ఇంట్రా ) కేటాయించినట్లు చెప్పారు . చేపట్టిన 24 పనుల్లో 4 పనులు పూర్తి కాగా కొన్ని పనులు టెండర్ దశలోను , మరికొన్ని పనులు పురోగతిలో ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు . పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు . ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినిత్ జి తదితరులు పాల్గొన్నారు .

# నేడు మువ్వా పద్మావతి-రంగయ్య పురస్కారాల ప్రదానం

**ప్రముఖ కవులు ఖాదర్ మొహియుద్దీన్, కె.శ్రీనివాస్‌కు పురస్కారాలు**

**ఆనందాచారికి ఆవంత్స సోమసుందర్ పురస్కారం**

**యువ కవులకు నవస్వరాంజలి పురస్కారాలు : 4 పుస్తకాలు ఆవిష్కరణ**




**ఖమ్మం, ఆగష్టు 11(మనం న్యూస్) :** మువ్వా పద్మావతి – రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేటి శనివారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని మువ్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు మువ్వా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా 2021 ఏడాదికి గాను ఖాదర్ మొహియుద్దీన్‌కు, 2022 ఏడాదికి గాను కె.శ్రీనివాస్‌కు పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఆవంత్స సోమసుందర్ పురస్కారాన్ని కె.ఆనందాచారికి అందించనున్నట్లు తెలిపారు. 2022 నవస్వరాంజలి పురస్కారాలను సుంకర గోపాల్, ఎల్.లహరి, గూండ్ల వెంకటనారాయణ, లావణ్య సైదీశ్వర్, స్ఫూర్తి కందివనం, ఎస్.విద్యాసాగర్, రూపా రుక్మిణి, మహ్మద్ గౌస్, షేక్ రిజ్వానా కు అందించనున్నట్లు తెలిపారు. ఇదే సభలో అనితరుడు (మువ్వా శ్రీనివాసరావు కవితాంతరంగ విశ్లేషణలు 366), దృశ్యం( 576 మెగా ఫిక్సెల్ ) , సమాంతర ఛాయలు కన్నడ అనువాదం లక్కూరు ఆనంద, హిందీ అనువాదం శాంతసుందరి పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఆచార్య కొనకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగే ఈ సభకు కె.శివారెడ్డి, నగ్నముని, అల్లంనారాయణ, జూలూరి గౌరీశంకర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, హాజరు కానున్నట్లు తెలిపారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు ప్రకాశం స్టేడియం గ్రౌండ్ పరిశీలన

## సింగరేణి డైరెక్టర్ పా అండ్ ఫైనాన్స్ ఎన్ బలరాం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 11 (మనంప్రతినిధి):** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో ఆగస్ట్ 15 వతేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో అత్యంత ఘనంగా జరిగే 77 వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలలో సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొనే ప్రధాన వేడుకల వేదికను డైరెక్టర్( పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బలరాం మాట్లాడుతూ, ముఖ్య అతిథి సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ పతాకావిష్కరణల వేడుకలో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది మరియు పాఠశాలల విధ్యార్ధిని విధ్యార్ధులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, బ్యాండ్ పార్టీ బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గౌరవ కవాతు వందనం ( మార్చ్ ఫాస్ట్ ) మరియు ఆహుతులందరిని అలరించే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు మరియు వేడుకలకు విచ్చేసే కొత్తగూడెం పట్టణ పరిసరప్రాంత ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చేసే ఏర్పాట్ల ను పరిశీలించి సంబందిత అధికారులకు ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉండేలా తగు సూచనలు ఇచ్చారు. వర్షం వలన వేడుకలకు అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకునేందుకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలను సంబందిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వేడుకల కన్వీనర్ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డిజిఎం(ఈఎం) రాజీవ్ కుమార్, డివై.ఎస్ఈ (సివిల్) రవి కుమార్, డివై.పిఎం లు సుశీల్ కుమార్, బి.గట్టు స్వామి, జికే.కిరణ్ కుమార్, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి పోస్ నెట్ తదితరులు పాల్గొన్నారు.

# వెజ్ అండ్ నాన్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి పువ్వాడ

## పనుల ఆలస్యం పట్ల ఆగ్రహం

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశం



**ఖమ్మం, ఆగష్టు 11(మనం న్యూస్):** నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ఖనాపురం ప్రధాన రహదారి పక్కన నిర్మిస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు.ఖమ్మం నగరంలోని ఖానాపురంలో 2 ఎకరాల సువిశాల స్థలంలో రూ.4.50కోట్లతో నిర్మిస్తున్న సమీకృత వెజ్, నాన్వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు ఆగిపోవడం పట్ల మంత్రి అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి పరిశీలించారు.ఇప్పటికే ఆయా పనులు దాదాపు పూర్తి కావాల్సి ఉండగా ఇంకా అసంపూర్తిగా ఉంటడం ఏంటని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. ప్రజల కోసం సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ లో 65 వెజ్ స్టాల్స్, 23ఫ్రూట్ స్టాల్స్, 46నాన్-వెజ్ స్టాల్స్ మొత్తం-134 స్టాల్స్ తో అన్ని సౌకర్యాలు ఒకే చోట ప్రజలకు కావలసినవి అందుబాటులో ఉండనున్నాయి. మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు నాగండ్ల కోటి, దండా జ్యోతి రెడ్డి, బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు ఉన్నారు.

# బుసరాయి గ్రామంలో వైద్య శిబిరం

## సర్పంచ్ ట్రాక్టర్ డ్రైవరై మార్గ నిర్దేశకుడైన వేళ

## మార్గం లేకపోయినా వాగులు వంకలు దాటి వైద్య శిబిరం నిర్వహణ



**ఆళ్లపల్లి, ఆగస్టు 11 (మనం న్యూస్):** మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీ పూసరాయి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ వైద్యులు రేవంత్, అదనపు మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. మండల కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవులు కొండల మధ్య నివసించే గొత్తి గోయ ప్రజలకు కనీసం రోడ్డు మార్గం సైతంలేదు. స్థానిక సర్పంచ్ వజ్జా నరసింహారావు ట్రాక్టర్ డ్రైవర్ అయి మార్గనిర్దేశం చేస్తూ వైద్యులను ఆ గ్రామానికి చేర్చగా వైద్య సిబ్బంది ఆ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు రేవంత్ అదనపు మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు గ్రామస్తులకు దోమతెరలు పంపిణీ చేశారు అనంతరం గ్రామస్తులను పరీక్షించి పందులు పంపిణీ చేసిన అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వ



లేకుండా చూసుకోవాలని చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు హరికృష్ణ, జైత్రమ్, హెచ్ ఎస్ రమేష్, మలేరియా టెక్నికల్ సూపర్డెంట్ పి సత్యం, శ్రీ చైతన్య, ఎల్ టి పార్వతి, హెచ్ ఏ శ్రీధర్, ఆశా కార్యకర్తలు సుగుణ, దేవకుమారి, మౌనిక, బ్రీడింగ్ చెక్కర్ విశ్వనాథం గ్రామపంచాయతీ సిబ్బంది రామ్మూర్తి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు..

**ఖమ్మం, ఆగష్టు 11(మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే నేడు ఇంతటి అభివృద్ధి సాధ్యమయిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నారు. ఖమ్మం నగరం 2వ డివిజన్ పాండురంగాపురం లో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు నర్రా ఎల్లయ్యా అధ్వర్యంలో డివిజన్ నాయకురాలు రేమాళ్ళ శివ, సుధ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్, బిజెపి, టిడిపి పార్టీల నుండి చేరిన వారిలో సిరిపురపు నాగయ్య, ఆకుల చందర్ రావు, రావుల లింగయ్య, రావుల వెంకన్న, రేమళ్ల శంకరయ్య, ఉపేందర్, సైదులు, కే రాజు, నవీన్ , వెంకటేశ్వర్లు, తిరపయ్య, ఉదయ్, గురు శరణ్, పిట్ట వెంకటేష్, దాదే నర్సమ్మ, పుల్లమ్మ, చిలుకూరి సమ్మయ్య, చిలుకూరి వెంకటరమణ, గవాసి నాగమణి, నర్సింహారావు, రమాదేవి, శ్రావణి, ౦విజయ, నాగరాజు, చిక్కాల నాగరాణి తో పాటు మొత్తం 120 కుటుంబాలు చేరారు.

# అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపుల దందా



**బూర్గంపహాడ్, ఆగస్టు 11 (మనంన్యూస్) :** బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఐదు వైన్ షాపులు ప్రభుత్వం ద్వారా లైసెన్సు కలిగి ఉన్నాయి. ఐదు వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి సిండికేటుకు భద్రయ్య అనే వ్యక్తి మేనేజర్ గా పెట్టి బూర్గంపహాడ్ మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలలో సుమారు 750 నుండి 850 వరకు బెల్ట్ షాపులు వరకు నడుపుతున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఈ సిండికేట్ ద్వారా మద్యం సరఫరా చేస్తున్నారు వైన్ షాప్ లో దొరకని బ్రాండ్లు మద్యం బెల్ట్ షాపులలో సుమారు 30 నుండి 50 రూపాయల వరకుఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. ఒక్క సారపాక గ్రామపంచాయతీలో రెండు వైన్స్ షాపుల ద్వారా సుమారు 350 నుండి 400 వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం ఇవ్వవద్దని ప్రజలు కోరుతున్నారు. ప్రతి రోజు అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపులు తెరిచి మద్యం విక్రయిస్తున్నారు. దీనివల్ల స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిండికేట్ వారికి ఫోన్ చేస్తే తమకు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ద్వారా బెల్ట్ షాపులకు మద్యం ఇవ్వడానికి పర్మిషన్ ఉందని సిండికేట్ నిర్వహించేవారు చాలా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఎక్సైజ్ సిఐని వివరణ కోరేందుకు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. దయచేసి ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు ఎక్సైజ్ అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్ట లో పెట్టుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

పడ్డ ఇబ్బందులు వర్ణనాతీతం అని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇంటింటికీ ఒక్క రూపాయి తో నల్లా కనెక్షన్స్ ఇచ్చి, శుద్ధి చేసిన త్రాగునీరు ఇంటింటికీ అందిస్తున్నామని అన్నారు. ఒకప్పుడు బిందెలకు ఉన్న సొట్టలు నేడు మహిళల బుగ్గల పై ఉన్నాయన్నారు. ఆసరా పింఛన్లు, రైతుల కొరకు రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, బిసి, మైనార్టీలకు పూర్తి సబ్సిడీతో రుణాలు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు చేస్తుందన్నారు. రాష్ట్రం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే మార్గదర్శకంగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 8527 చెక్కులకు గాను రూ. 80.34 కోట్ల విలువైన చెక్కులను పంపిణి చేసినట్లు మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ లో 84, రఘునాథపాలెం మండలం 17 మొత్తం 101 మంది లబ్ధిదారులకు గాను రూ. 1.01 కోట్ల విలువైన చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో మంత్రి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మువ్వా పద్మావతి-రంగయ్య

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడం జరిగిందని, అట్టి ఫార్మాట్ లో ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలు ఆమోదించబడినట్లు, కంట్రోల్ టేబుల్ నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. ఇఆర్వో నెట్ లో ఏఇఆర్వో లు లాగిన్ అయి, ప్రతి రిపోర్ట్ ను పరిశీలించాలన్నారు. వారానికి ఒకసారి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# హస్నాబాద్‌లో పర్యటించిన పువ్వాళ్ళ, రాయల

**తిరుమలాయపాలెం, ఆగస్టు 11 (మనం న్యూస్) :** మండలంలోని హస్నాబాద్‌లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు శుక్రవారం పర్యటించారు. స్థానిక గ్రామ ప్రజలను, కార్యకర్తలను, నాయకులను కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావలనే ఒకే ఒక లక్ష్యంతో కలిసికట్టుగా పనిచేయాలన్నారు. గత 10 సంవత్సరాల క్రితం సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే మాయ మాటలు చెప్పి,మోసపూరిత హామీలు ఇచ్చి, దళితుడు నీ ముఖ్యమంత్రి చేస్తానని, మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి అనేక పచ్చి అబద్దపు మాటలు చెప్పి మోసం చేసి అదికారంలోకి కేసీఆర్ వచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, కాంగ్రెస్ పార్టీని నిర్బంధించాలని, ఒక్క దుష్ట తలంపుతో తాను చేస్తున్న అకృత్యాలు అంత ఇంత కాదని, గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడులు చేయించి అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలు ఏమి చేయకుండా మరో మూడు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు అమలు చేయడం ఎన్నికల జిమ్మిక్కున్నారు. గృహ లక్ష్మీ పథకం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు,కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని,పేదల



ప్రభుత్వమని హామీ ఇచ్చారు..వచ్చే ఎన్నికలలో ప్రజలు నిరుద్యోగులు రైతులు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ జూలకంటి సాగర్ రెడ్డి ఎంపీటీసీ పాపా నాయక్ కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాజా సత్యనారయణ పత్తి నాగేశ్వరరావు ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్ళెం వెంకట్ రెడ్డి తనగంపాడు సర్పంచ్ కేతినెని వేణు ఎన్ రాములు హస్నాబాద్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య గ్రామ ఉపసర్పంచ్ సత్తిరెడ్డి వెంకన్న భద్రు రాములు ఉపేందర్ ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల చైర్మన్ చందు మరియు తదితరులు పాల్గొన్నారు

# నరేష్ మృతదేహానికి నివాళులర్పించిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొండబాల

**తిరువంలాయపాలెం, ఆగస్టు 11 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని నరేష్ అకాల మరణం తెలుగుదేశం శ్రేణుల ను కలచివేసింది. పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నా నాయకులు చేసే ప్రసంగాలకు ముందుగా



నరేష్ స్వర్గీయ నందమూరి తారక రామారావు వేశాధారణలో ఆయన చేసిన వివిధ సినిమాలలోని పాటలకు అలాగే నృత్యం చేసి తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను ఉర్రూతలు ఊగించేవారు. ఆయన మరణ వార్త తెలుసుకొని తెలుగుదేశం నాయకులు కార్యకర్త లు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి వారికి తెలుగుదేశం జెండా కప్పి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి పార్టీ అండగా వుంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ , ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ , పారుపల్లి సురేష్ , ఖమ్మం రూరల్ మండల కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ , కొప్పుల నాగేశ్వరరావు , పలసం వెంకటేశ్వర్లు , కూసుమంచి నాయకులు మందపల్లి కోటేశ్వరరావు , కూచిపూడి జైచౌదరి , కన్నేటి పృధ్వీ , కొల్లు పూర్ణ , నాగండ్ల లక్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# లంజపల్లి కనకయ్య మొదటి వర్ధంతి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**తిరుమలాయపాలెం, ఆగస్టు 11 (మనం న్యూస్) :** మండలంలోని జూపేడ గ్రామంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు లంజపల్లి కనకయ్య మొదటి వర్ధంతి సందర్భంగా వారి నివాసం వద్ద విగ్రహ ఆవిష్కరణ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, రామ సహాయం నరేష్ రెడ్డి, గండ్ర గోపాలరావు, నంద్యాల రవీందర్ రెడ్డి, వాలూరు సత్యనారాయణ అన్న బత్తుల కృష్ణ , బాలాజీ పాల్గొని, వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ జూలకంటి సాగర్ రెడ్డి ఎంపీటీసీ పాపా నాయక్ కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాజా సత్యనారయణ పత్తి నాగేశ్వరరావు ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్ళెం వెంకట్ రెడ్డి తనగంపాడు సర్పంచ్ కేతినెని వేణు ఎన్ రాములు ఎల్లయ్య గ్రామ ఉపసర్పంచ్ సత్తిరెడ్డి వెంకన్న భద్రు రాములు ఉపేందర్ వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్సూర్ మల్లయ్య దేవేందర్



కోటయ్య అంజయ్య వీరు ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ సోషల్ చైర్మన్ చందు యూత్ కాంగ్రెస్ మండల నాయకులు సతీష్ రమేష్ ప్రసాద్ అశోక్ రాజశేఖర్ ప్రవీణ్ శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

**ఖమ్మం, ఆగస్ట్ 11(మనం న్యూస్) :** ఖమ్మం జిల్లాలోని బీసీ భవన్ లో శుక్రవారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ



ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా రామారావు గౌడ్, ఖమ్మం జిల్లా ఇంఛార్జ్ బండి నాగేశ్వరావు గౌడ్ సమక్షం లో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోకు దెబ్బ గౌరవ అధ్యక్షులు గా మంద మోహన్ రావు గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు పర్సగాని రామక్రిష్ణ, బిచ్చాల అన్వేష్ గౌడ్, మంద శరత్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్,జిల్లా సోషల్ మీడియా అద్యక్షులు గడ్డం వెంకటేశ్ గౌడ్ ను ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బొల్లికొండ రవి కుమార్ గౌడ్,తా అశోక్ కుమార్ గౌడ్, బోయినపల్లి రామాంజనేయులు గౌడ్, బిచ్చాల వినోద్ గౌడ్,గడ్డం ఉపేందర్ గౌడ్,మల్లెల వీరన్న గౌడ్,బండి ఉపేందర్ గౌడ్, నాగేశ్వరరావు గౌడ్, గోద ప్రసాద్ గౌడ్, మొగలాలు, బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, తిరపయ్య గౌడ్, అయితగాని గోపాల రావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సరళాదేవికి కాంగ్రెస్ నివాళి

## కుటుంబ సభ్యులను పరామర్శించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల

**ఖమ్మం, ఆగష్టు 11(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో గురువారం మృతిచెందిన మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ వై ఆర్ కె సతీమణి సరళా దేవి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు



పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య ,పాలేరు నియోజకవర్గ పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర ఓ బి సి నాయకులు వడ్డెబోయిన నరసింహారావు ,మాజీ మధిర ఏఎంసి చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వనం బాబు (ప్రదీప్త చక్రవర్తి ),సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్టాభి, తాల్లూరి హనుమంతరావు ,బొలిశెట్టి నాగేశ్వరావు, బెడద సత్యనారాయణ ,సాదె శంకర్ ,దేవత్ శంకర్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో విద్యుత్ లైన్‌మెన్ మృతి

**బూర్గంపహాడ్, ఆగష్టు 11 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న చిర్రా రమేష్ గుండె పోటు తో శుక్రవారం మరణించారు. బూర్గంపహాడ్ లో విధులు నిర్వహిస్తుండగా గుండెపోటు రావడంతో హుటా,హుట్టిన భద్రాచలం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతను మరణించి నట్టు నిర్ధారించారు.





రమేష్ స్వస్థలం మధిర. 2007 లో ఆపరేటర్ గా జాయిన్ అయ్యారు. 2013 లో జూనియర్ లైన్మెన్ గా ప్రమోషన్ వచ్చింది. 2019 లో లైన్మెన్ గా ప్రమోషన్ వచ్చింది. భద్రాచలం, ఏడుల్లాబయ్యారం, ఇల్లందు లో విధులు నిర్వహించారు. చివరగా బూర్గంపహాడ్ లో విధులు నిర్వహిస్తూ గుండెపోటు తో మరణించారు.

# నేడు ఝుమ్మంది నాదం సరికొత్త సిని పాటల హంగామా

**ఖమ్మం, ఆగష్టు 11 (మనం న్యూస్) :** శనివారం సాయంత్రం 6 గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో అనేక అవార్డులు అందుకున్న ప్రఖ్యాత, ప్రముఖ సినీ ,టీవీ గేయ కళాకారులతో ప్రత్యేక ఝుమ్మంది నాదం పాటల కార్యక్రమం




జరుగుతుదని ప్రముఖ మిమిక్రీ , పేరడీ పాటల కళాకారులు యాంకర్ మొగిలి గుణకర్ తెలిపారు. ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సభాధ్యక్షులుగా పాలకుర్తి. కృష్ణ, ముఖ్య అతిథులుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్. ఎలిగి శంకర్ , విశిష్ట అతిథులుగా ఉన్నత శ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ రుద్రాక్షల మల్లేశం, బొమ్మ రాజేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది జాబిశెట్టి పాపారావు. వి.డి.ఎస్ ప్రసాద్, డాక్టర్ నియాజ్ ఫర్హద్ , ఆత్మీయ అతిథులుగా ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కొమరరాజు. మాధవరావు. దుగ్గిరాల రామకృష్ణ. వేములూరి నాగరాజు. పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖ సినీ టీవీ గాయని గాయకులు వి.వి రెడ్డి , అడ్వైజర్, ముత్తమాల ప్రసాద్. ఆర్గనైజర్, శ్రీ నాగ సాయి పాల్గొన్నారు.

# వడ్డీలకే చాలని బిఆర్ఎస్ రుణమాఫీ

## -- కాంగ్రెస్ తోనే పూర్తి రుణమాఫీ సాధ్యం : బానోత్ విజయభాయి

**కారేపల్లి, ఆగస్టు11 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేళ్లపాటు రైతులని ఇబ్బంది పెట్టి ప్రస్తుతం ప్రకటించిన రుణమాఫీ కేవలం వడ్డీలకే సరిపోయిందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయ భాయ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాణిక్యారం పంచాయతీలో గడపగడపకు తిరిగి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం వరి కూలీలతో వరి నాటి, కూలీలతో, రైతులతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని, ఏకకాలంలో రుణమాఫీ అనే విధానం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమవుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల పాటు అన్నదాతలను అరిగోస పెట్టి రైతు రుణమాఫీలు చేయకుండా కాలయాపన చేశారన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తమ ప్రభుత్వానికి మనుగడ లేదన్న విషయం అర్థమై బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రుణమాఫీని ప్రకటించారన్నారు. తమ కుటుంబ అవసరాలకు బ్యాంకు



ఖాతాలలో డబ్బులు జమ చేసుకుంటే రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకు అధికారులు ఖాతాలో ఉన్న నగదును ఆపివేసి రైతులను అనేక ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు కొల్లలుగా ఉన్నాయన్నారు. వచ్చిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అసలు పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో రైతుకి రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడం జరుగుతుందని, కౌలు రైతుకు ఎకరానికి 12వేల నుంచి, 15వేల పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, ఈదర చలపతి, చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న), కొర్లపాటి కృష్ణమూర్తి, గన్య, వాచ్యా, భద్రు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకే బీసీ రుణాలు

## -- అర్హులకు అందని ప్రభుత్వ పథకాలు
## -- రాబోయేది ప్రజల ప్రభుత్వం : ధర్నాకు మద్దతుగా బాలాజీ నాయక్

**కారేపల్లి, ఆగస్టు11 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన బీసీ రుణాలు అర్హులను కాదని బిఆర్ఎస్ నాయకులకి ఇచ్చారని, ఈ తెలంగాణ ప్రభుత్వంలో అర్హులు ఎవరికి పథకాలు దక్కడం లేదని తెలంగాణ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు, వైరా నియోజకవర్గ నాయకులు బానోతు బాలాజీ నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద బీసీ రుణాలలో అన్యాయం జరిగిందని వడ్డెర కులస్తులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బాలాజీ నాయక్ మద్దతు తెలిపారు. దొంగ బాలాజీ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రాబోయేది ప్రజల ప్రభుత్వమన్నారు. కుల వృత్తులు చేసుకునే అర్హులకు రుణాలు ఇవ్వాల్సి ఉందని, ప్రస్తుత పరిస్థితి టిఆర్ఎస్ నాయకులు ఎవరి పేరు చెబితే వాళ్ళకి ఇచ్చే విధంగా ఉందన్నారు. ఇది ప్రజాస్వామ్యంలో ఎంత మాత్రం సరైనది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించి ఉంటే తెలంగాణ వచ్చేదా అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే లబ్ధి చేకూరిందని నేడు టిఆర్ఎస్ ప్రభుత్వంతో ఒరిగిందేమీ లేదన్నారు. మండలంలో వడ్డెర కులస్తులకు బీసీ బందులో ఒక్కరికి కూడా ఇవ్వకపోవడం విచారకరమని , పరిస్థితి ఇలాగే కొనసాగితే, తాము వారి పక్షాన నిలబడి, న్యాయం జరిగే



వరకూ పోరాడుతామని హెచ్చరించారు . అనంతరం వడ్డెర కులస్తులతో కలసి ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్ర ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ షేక్ అప్సర్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్, మండల నాయకులు సురేందర్ మనియార్, షేర్ పాషా, సముద్రాల వీరన్న, రవి, యువ నాయకులు రఘు, వినయ్, ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య, ప్రేమ్ చంద్, గంగారం తండా గ్రామ అధ్యక్షుడు నునావత్ నందులాల్, తమ్మిశెట్టి యాలాద్రి, ఉప్ప తల భద్రయ్య, చల్ల కృష్ణ, చల్ల నాగేష్ పాల్గొన్నారు.

# కోట మైసమ్మ జాతర దుకాణాల వేలం

**కారేపల్లి రూరల్, ఆగస్టు11 (మనం న్యూస్):** మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా వివిధ రకాల దుకాణ



సముదాయాలు ఏర్పాటు చేసుకునేందుకుగాను శుక్రవారం శాంతిభవన్లో ఈవో కొండ కింది వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. కొబ్బరికాయలు పూజ సామాగ్రి అమ్ముకునే హక్కు గత సంవత్సరం 5లక్షల 5వేలు కాగా, ఈ సంవత్సరం 5లక్షల 30వేలు, లడ్డు పులిహోర గత సంవత్సరం 1 లక్ష 6వేలుకాగా, ఈ సంవత్సరం 1,21,000, కొబ్బరి చిప్పల పాట గత సంవత్సరం 62,000 కాగా ఈ సంవత్సరం 63,000, ఐస్ క్రీమ్ పాట గత సంవత్సరం 26,000 ఈ సంవత్సరం 29,000 గా పాట పాడడం జరిగింది. మిఠాయి బండ్లు, మరమరాల పాటలు వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభిరామారావు, సర్పంచ్ బానోతు బన్సీలాల్, ఎంపీటీసీ మూడు జ్యోతిమోహన్, పరిశీలన అధికారి శ్రీనివాస రావు, జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్, అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ, లలిత్ సాయి, గణితి నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 21వ వార్డు నందు మొక్కల పంపిణీ

**మధిర,ఆగస్ట్ 11(మనం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు నందు ఆ వార్డ్ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో కమిషనర్ అంబటి రామదేవి పాల్గొన్నారు. దీనిలోని భాగంగా 21వ వార్డులో మొక్కలు పంపిణీ నీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని ముందు తరాలకు మనం ఇచ్చే గొప్ప వరం అని చెప్పటం జరిగినది.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు యార్రగుంట రమేష్, మెప్మా ఆర్ పీ, అంగన్వాడీ టీచర్, వార్డు సభ్యులు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మాస్ డ్రగ్ కార్యక్రమాన్ని డబ్ల్యూహెచ్వో బృందం తనిఖీ





**మధిర, ఆగస్ట్ 11(మనం న్యూస్):** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 10తేదీన నుండి ప్రారంభం ఐన మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (బోధ కాలు వ్యాది నివారణ మాత్రలుపంపిణికార్యక్రమం ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ప్రోగ్రాం లో భాగంగా మధిర మండలం పిహెచ్సి దెందుకూరు ను ప్రపంచం ఆరోగ్య సంస్థ తరుపున ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ డా రాజేంద్ర కుమార్ సింగ్ మరియు జిల్లా మలేరియా నివారణ అధికారి డాలక్ష్మి నారాయణ బృందం పిహెచ్సి దెందుకూరు మరియు ప్రాథమిక పాఠశాలను సందర్శించి మాస్ డ్రగ్ పని తీరు తనిఖీ చేసి సిబ్బంది నీ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు త మ వయసు ను బట్టి తప్ప కుండా మూడు మందు లు బోధ వ్యాది రాకుండ మ్రింగి లి అని సూచించారు.అదే విధంగా మధిర పి పి యూనిట్ క్రింద మధిర బస్టాండ్ సెంటర్ తనిఖీ చేసి నారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ సురేష్ , డాక్టర్ పృథ్వీ, ఫార్మసీ స్టు వీనిలా, పి హెచ్ ఎన్ పద్మావతి , హెచ్వి మోక్ష రాణి, కౌసెల్య, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్ లు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి సమాజంలో పుస్తకమే మంచి మిత్రుడు

**కారేపల్లి, ఆగస్టు11 (మనం న్యూస్):** నేటి సమాజంలో పుస్తకమే ప్రతి ఒక్కరికి మంచి మిత్రుడు అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం అన్నారు. గ్రంథాలయ సంచాలకుల దినోత్సవం



సందర్భంగా శుక్రవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల గ్రంథాలయ సంచాలకులు మోహన్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక సమాజంలో సెల్ఫోన్లో మోజులో పడి పుస్తకాన్ని పక్కన పెట్టారని అది ఎంత మాత్రం ఆరోగ్యకరమైన యువత భవిష్యత్తుకు మంచిది కాదన్నారు. నిరంతర పుస్తక పఠనంతో అద్భుతమైన మేధసంపత్తి సొంతమవుతుందని, ఆ దిశగా విద్యార్థులందరూ పయనించాలన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ సేవా పథకం అధికారులు జయప్రకాశ్, మోహన్, అధ్యాపకులు వనిత, పార్థసారథి, యాకయ్య, లక్ష్మీనారాయణ, బాబురావు, ఖాసీం, రాంబాబు, రమా తదితరులు పాల్గొన్నారు.

# రుణాల ఎంపికలో వడ్డెరలకు అన్యాయం

## ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య

**కారేపల్లి, ఆగస్టు11 (మనం న్యూస్):** ప్రభుత్వం కులవృత్తులకు అందజేస్తున్న రుణాల ఎంపికలో ఎంపికలో తమకు అన్యాయం జరిగిందని మాణిక్యారం ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట



వడ్డెర కులస్తులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి మాణిక్యారం గ్రామపంచాయతీ ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య మాట్లాడుతూ కుల వృత్తుల లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరిగిందని, వడ్డెర కులానికి చెందిన ఒక్కరిని కూడా లబ్ధిదారుల ఎంపికలో ఎంపిక చేయకపోవడం దారుణమన్నారు. బీసీ రుణాలు వస్తాయి తను చేస్తున్న కులవృత్తిని మరింత అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందామనుకున్నా వడ్డెరలకు ఈ ఎంపిక తీరని అన్యాయం చేకూర్చిందన్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం జరగాలని, లేకపోతే ధర్నాను ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు .వడ్డెరల ధర్నా కార్యక్రమానికి వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ నాయక్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి పార్వతి అచ్చయ్య, ఉప్పతల భద్రయ్య, చల్లా నాగేష్, చల్లా కృష్ణ, మల్లమ్మ, యాలాద్రి, తో పాటు పలువురు వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

# కావ్య హాస్పిటల్స్ డా.కావ్యచంద్ యలమూడి కు అరుదైన పురస్కారం



**ఖమ్మం, ఆగష్టు 11(మనం న్యూస్):** మహిళా రంగం లో స్ఫూర్తిదాయకం ఉన్నందుకు గాను , వైద్యరంగంలో చేస్తున్న విశేషమైన సేవలకు గాను షెస్నాష్ ఆర్గనైజేషన్ , ఢిల్లీ తరుపున టాప్ 5జాబితాలో కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సిఇఓ డాక్టర్ కావ్యచంద్ యలమూడి కి ఉమెన్ ఎక్సలెన్స్ అండ్ చేంజ్ మేకర్స్-2023 అవార్డు ప్రకటించింది. ఈ సందర్భంగా కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి , ప్రసూన పారుపల్లి, సిబ్బంధి తో పాటు పలువురు కావ్యచంద్ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# 14న మెగా జాబ్ మేళా

## 15 న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన సందర్భంగా ప్రముఖ 35 కంపెనీతో దాదాపు 500 మంది కి ఉద్యోగ కల్పన మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్

**సత్తుపల్లి, ఆగస్టు 11(మనం న్యూస్) :** ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ ఆధ్వర్యంలో 14 వ తారీకు జేవియర్ కళాశాల మైదానంలో సత్తుపల్లి నియోజకవర్గస్థాయి జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగుల ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా 14 వ తారీకు దాదాపు 35 కంపెనీల పైకి గా జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు పదో తరగతి, ఇంటర్ డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదివిన విద్యార్థిని విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ ఉపాది అవకాశాలు పొందాలని మంచి సంకల్పంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, మెగా జాబ్ మేళా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎంపిక అయిన 500 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ చేయడం జరుగుతుందని ఆయనకు తెలిపారు, నియోజకవర్గ వ్యాప్తంగా అధిక సంఖ్యలో



నిరుద్యోగులు పాల్గొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెగా జాబ్ మేళా ఆర్గనైజర్ సతీష్ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, పలువురు వార్డ్ కౌన్సిలర్లు , శీలపరెడ్డి హరికృష్ణ రెడ్డి ,మాను కొండ మధు, (మాధురి మధు) బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ లేని సమాజం కోసం పోరాడుదాం

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 11 (మనం ప్రతినిధి) :** భారత దేశంలో దోపిడీ లేని సమాజం కోసం పోరాడటమే సిపిఎం లక్ష్యమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు కొత్తగూడెం క్లబ్ లో ప్రారంభం అయ్యాయి. ఈ శిక్షణా తరగతుల్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. ఈ శిక్షణ తరగతుల్లో 'పార్టీ కార్యక్రమం' ఆయన బోధించారు. భారత దేశంలో మనువాద, కార్పొరేట్ శక్తులు కలిసి దేశ సంపద దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. ,ఈ సంపద భవిష్యత్తు తరాలకు,దేశ ప్రజలందరికి చెందాలన్నారు. పాలకుల విధానాల వల్ల కొద్ది మందికి మాత్రమే సంపద కట్టబెట్టే బిజెపి ని ఓడించి, దేశాన్ని కాపాడుకుందామని అన్నారు. దేశం లో ఈ బూర్జువా, భూస్వామ్య ప్రభుత్వాల దోపిడీ విధానాల ఫలితంగా పేదరికం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. సంపద కార్పోరేట్లకు, పేదలకు పెన్షన్లా..? అని ఆయన ప్రశ్నించారు. దేశంలో ధరలు తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడుకోవడం ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సోషలిస్టు సమాజం లోనే రైతులకు, కార్మికుల కు, చిన్న వ్యాపారులకు, ఉద్యోగులకు, యువతులకు, మహిళలపై జరిగే దోపిడీ పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య




ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కి రాజకీయ అవగాహన కలిగి వుండాలేని, ప్రతి సమస్య ను క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా నే సమస్యకు పరిష్కారం ఉంటుందనీ అన్నారు. నిరంతరం అధ్యయనం ద్వారా చైతన్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి, కారం పుల్లయ్య, కొలగాని బ్రహ్మచారి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, దొడ్డ రవికుమార్, భూక్యా రమేష్,ఈర్ల రమేష్, నిమ్మల వెంకన్న, మర్కం చంద్రయ్య, ఎస్ ఏ నబి, గద్దం స్వామి, చిలకమ్మ,గద్దల శ్రీను, సున్నం గంగ, దొడ్డ లక్ష్మీనారాయణ, పిట్టల అర్జున్, కొండబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గని విష జ్వరాలు

## పాఠశాలే ఆసుపత్రిగా మారిన వైనం

**బూర్గంపహాడ్, ఆగష్టు 11(మనం న్యూస్) :** మండలంలోని సోంపల్లి గ్రామం విష జ్వరాలతో వణుకుతోంది. గ్రామం లో సుమారు 70-80 మంది విష జ్వరాలతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు.ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురు బాధితులు ఉండటం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ మండల జెడ్పీటీసీ శ్రీలత ఆరోగ్య శాఖ అధికారుల తో మాట్లాడి వైద్య శిబిరం ఏర్పాటు చేసి ర్యాపిడ్ ఫీవర్ సర్వే చేపట్టారు. జ్వరాలు ఇంకా తగ్గ ముఖం పట్టలేదు. దీంతో చేసేదేమీ లేక స్థానిక ప్రభుత్వ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి విష జ్వర బాధితులకు వైద్యం అందిస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో అత్యధిక శాతం మంది డెంగ్యూ విష జ్వరాలు బారిన పడినవారు ఉన్నా రు. కొందరు మాత్రం టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో



ఆసుపత్రుల్లో చేరారని సమాచారం. వీరిలో ఎక్కువ మందికి రక్త కణాలు సంఖ్య తగ్గుతుండగా వైద్యం అందిస్తున్నా రక్త కణాలు పెరగడం లేదని, తద్వారా బాధితులు అయోమయ పరిస్థితి ఎదుర్కొంటున్నారు. గ్రామం లో ఇంటికొకరు చొప్పున బాధితులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో జిల్లా వైద్యాధికారులు స్పందించి గ్రామం లో మెడికల్ ఏమర్జెన్సీ ప్రకటించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎమ్మెల్యే మెచ్చాకు గౌడ కులస్తుల వినతి

**దమ్మపేట, ఆగస్టు 11(మనం న్యూస్) :** మండలంలోని గౌడ కులస్తులు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలిసి మద్యం టెండర్ గురించి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుకాణాలలో రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా,



దమ్మపేట లోని ఐదు మద్యం షాపులలో కెటిజి039 షాపును గౌడ కులస్తులకు కేటాయించారని, దీనికి టెండర్లు వేయడం గురించి మండల వ్యాప్తంగా ఉన్న గౌడ కులస్తులందరూ కలిసి టెండర్ వేయాలని తీర్మానించుకున్నట్లు తెలిపారు. ఈ నెల 7న దమ్మపేటలోని గౌడ సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశమై ఈ మేరకు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఎవరు బినామీలుగా టెండర్ వేయవద్దని, ఐదు మండలాల్లోని గౌడ కులస్తులందరూ కలిసి ఒకటే టెంటర్ వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ షాపు తమకు దక్కేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగ ప్రసాద్, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, యార్లగడ్డ శ్రీనివాసరావు, చిట్టిబాబు, మిడత లక్ష్మీనారాయణ, చిలుకబత్తుల ఏసుబాబు, భరద్వాజ రాంబాబు, శ్రీను, రామారావు, కందిమళ్ళ సర్వేశ్వరరావు, సింహాద్రి సాయి, మట్టా మధు, మిద్దే లక్ష్మణరావు, సింహాద్రి దాసు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఆదివాసీ మహిళలు

**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 11(మనం న్యూస్ ) :** అశ్వారావుపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ ఆదివాసి మహిళలు తమని ఫారెస్ట్ అధికారులు రేంజర్ అనేక ఇబ్బందులు గురి చేస్తూ ఉద్దేశపూర్వకంగానే తమ భూముల నుంచి తమను ఖాళీ చేయాలని చూస్తున్నారని,



వారిపై కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. వాగొడ్డు గూడెం గ్రామం ఆదివాసీలకు చట్ట ప్రకారంగా సర్వే చేసి హక్కుల నిర్ధారించాలని గౌరవ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని దిక్కరిస్తూ తమను ఖాళీ చేసేందుకు రేంజర్ చూస్తున్నారని తెలిపారు. రేంజర్ , వారి సిబ్బంది మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో మహిళలు కొర్స సునీత, సరియం వీరమ్మ, కోరి తిరుపతమ్మ, కొర్సా సావిత్రి, కోర్సా వెంకటేష్, కుంజా పార్వతి తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న యువత

## - స్థానిక ఎస్ఐ చేతుల మీదుగా పండా కుమారికి ఆర్థిక సహాయం

**పినపాక, ఆగష్టు 11(మనం న్యూస్) :** యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, మంచి మనసుతో సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని ఈ బయ్యారం ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని



వెంకటరావుపేట గ్రామంలో బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న పండ కుమారి కి 5వేల ఆర్థిక సహాయంను స్థానిక ఎస్సై నాగుల్ మీరాఖాన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగుల్ మీరాఖాన్ మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడం, సహాయపడటం చాలా గొప్ప విషయమని మంచి మనసుతో స్పందించిన వెంకటరావుపేట యువతకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సుజిత్, లక్ష్మణ్, రాంపండు, ప్రవీణ్, కళ్యాణ్ ,నాగరాజు, జనార్ధన్, విష్ణు, రాజ్ కుమార్, హరీష్, స్థానిక యువత పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీ చేయాలి

**ఎర్రుపాలెం, ఆగస్ట్11(మనం న్యూస్):** మండల పరిధిలోని జెడ్పీఎస్ఎస్ మీనవోలు పాఠశాల నందు గత మూడు సంవత్సరాల నుంచి తెలుగు, బయాలజీ సబ్జెక్టులను బోధించేందుకు ఉపాధ్యాయులు లేక పోస్టులు ఖాళీ ఉండటం వలన విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోవాల్సి వస్తుందని, వెంటనే ఆ పోస్టుల్ని భర్తీ చేయడం లేదా వెంటనే వేరే పాఠశాల నుంచి ఉపాధ్యాయులను నియమించాలని పాఠశాలకు తాళం వేసి విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి స్థానిక సర్పంచ్ అనురాధ , ఎంపీటీసీ మల్లికార్జున్రెడ్డి ,ఎస్ఎంసి చైర్మన్ దేవానందం చిట్టిబాబు ధర్నాను నిర్వహించారు. ఈ విషయమై విద్యాశాఖ స్థానిక ఎంఈఓ, డీఈవో స్పందించి సమస్యను పరిష్కరించవలసిందిగా విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు..

# రెండో ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### –ప్రభుత్వం దిగిరాకుంటే ఆగష్టు 16 నుంచి నిరవధిక సమ్మె
### –రెండో ఏఎన్ఎంలతోనే వైద్యశాఖలో ఖాళీలు భర్తీ చేయాలి
### – ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్
### – జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన, మానవహారం





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 11 (మనం ప్రతినిధి):** అహర్నిశలు శ్రమిస్తూ గ్రామీణ పేదల ఆరోగ్యాలని కాపాడుతున్న రెండో ఏఎన్ఎంలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలనీ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం అమరవీరుల స్తూపం వద్ద మానవఆహారాన్ని నిర్మించి నిరసన తెలిపారు. సందర్భంగా నరాటి మాట్లాడుతూ పదహారు సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఊడిగం చేయడం మినహా కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులకు నోచుకోవడం లేదన్నారు. తమను క్రమబద్ధీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా ప్రభుత్వం పెడచెవినపెడుతూ ఉద్యమాలను అణచివేశే కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఇతర ప్రభుత్వ రంగాలు, స్కీం ఉద్యోగులపై వరాలజల్లు కురిపిస్తున్న కేసీఆర్ రెండో ఏఎన్ఎంల పట్ల వివక్షత చూపడమేంటని ప్రశ్నించారు. ప్రధానమైన క్రమబద్దీకరణ డిమాండును రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారుల ద్రుస్టికి తీసుకెళ్లామని స్పందించని పక్షంలో ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మెకు పూనుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్, సిబ్బంది సజ్జు బేగం, వంక పుష్ప, సొందె పూర్ణ, నారం రాములమ్మ, భూక్యా జ్యోతి, అరుణ, గుగులోత్ శాంతి, కొమరం ఈశ్వరి, సరస్వతి, రమణ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వ వైద్యులు డాక్టర్ జి కవిత, డాక్టర్ మురళీకృష్ణ
### రొంపేడు వైద్యశాల పరిదిలో అవగాహనా సదస్సు




**ఇల్లందు, ఆగస్టు 11 (మనం న్యూస్):** ఇల్లందు రొంపేడు ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం డి ఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ జే వి ఎల్ శిరీష, ఆదేశానుసారం ప్రభుత్వ వైద్యులు జి. కవిత. డాక్టర్ మురళీకృష్ణ. ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని ఇల్లందు మండలంలో గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సుతోపాటు హెచ్చరికలు జారీ చేశారు. అధిక మోతాదులో ఇంజక్షన్లు చేయరాదు. అనుభవం లేకుండా గ్లూకోజులు ఎక్కించడం వల్ల కొందరు పేషెంట్లు ఇబ్బందులకు గురువుతున్నారని మా దృష్టికి వచ్చిందని వారు పేర్కొన్నారు. మీ పరిధి దాటిన వైద్యం చేయకుండా ఉండాలని హేతువు పలికారు. ముఖ్యంగా వర్షాకాలకు సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో డెంగు, మలేరియా, టిబి, లతోపాటు అక్కడక్కడ కుష్టు వ్యాధుల లక్షణాలు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామీణ ప్రాంతాల్లో మీ దృష్టికి వస్తే ఆ కేసులను ప్రభుత్వ వైద్యశాలకు పంపించి వారికి ఉచిత సరైన వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గత రెండు రోజుల నుండి డాక్టర్ మురళీకృష్ణ ఇల్లందు పట్టణంలో కొన్ని ప్రైవేటు ఆర్ఎంపి పి.ఎం.పి క్లినికులపై సోదాలు నిర్వహించారు. పరిది దాటిన వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హయ్యర్ ఆంటీబయాటిక్స్ మోనోసిస్ మౌంటజ్ లాంటి హయ్యర్ యాంటీబయాటిక్స్ ఎంబీబీఎస్ ఆ పైన చదివిన వారు మాత్రమే అవగాహనతో పేషంట్ పై సరైన అవగాహన ఉన్న వైద్యులు మాత్రమే చేయాలని ఆర్ఎంపీలు చేయరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరావతి గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు....



# కలెక్టర్ ప్రియాంక అలా ను కలిసిన ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 11 ( మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ను కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు .జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తదితర ప్రజాప్రతినిధులు కలెక్టర్ ప్రియాంక ఆలా ను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ తో కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చర్చించారు.

# ప్రకాశం స్టేడియంలో వాలీ బాల్ కోర్ట్ ప్రారంభం

### ప్రారంభించిన సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 11 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు నూతనముగా ఏర్పాటు చేసిన వాలీ బాల్ కోర్టు ను సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం ప్రారంభించారు. ఈ సంధర్భంగా సింగరేణి డైరక్టర్ బలరాం మాట్లాడుతూ, క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి ఎంతో దోహదపడతాయని అలాగే మానసిక ఒత్తిడి తగ్గించి వినోదం మరియు ఆనందం పెంపొందుతాయని అన్నారు. సింగరేణి సంస్థ క్రీడలను ప్రోత్సహించటంలో ముందు వరుసలో ఉంటుందని దానిలో భాగంగా ప్రకాశం స్టేడియంను దశల వారీగా క్రీడలకు అనువుగా ఉండేందుకు అభివృద్ధి చేస్తున్నామని, దానిలో భాగంగా వాలీ బాల్ క్రీడాకారుల కోసం ఇంతకు ముందు ఉన్న వాలీ బాల్ కోర్టు ను 5 లక్షల వ్యయం తో ఆధునికరించి ఈ రోజు ప్రారంభించుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణియులు మరియు పరిసర ప్రాంత క్రీడకారులు ఈ వాలీబాల్ కోర్టు ను ఉపయోగించుకుని ఈ క్రీడలో నైపుణ్యం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (పా ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్ గారితో పాటు జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి కే.బసవయ్య, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డిజిఎం(ఈఎం) రాజీవ్ కుమార్, డివై.ఎస్ఈ (సివిల్) రవి కుమార్, డివై.పిఎం లు సుశీల్ కుమార్, బి.గట్టు స్వామి, జికే.కిరణ్ కుమార్, స్పొరట్స్ సుపర్వైసర్ ఎంసి పోస్ నెట్, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, సీనియర్ క్రీడకారులు మరియు అధికారులు మరియు వెల్ఫేర్ సిబ్బంధి పాల్గొన్నారు.

# సింగరేణి పర్సనల్ లా డిపార్ట్మెంట్ అధికారులతో ' విసి' లో సమీక్ష

### సింగరేణి డైరక్టర్ పా అండ్ ఫైనాన్స్ ఎన్ బలరాం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 11 (మనం ప్రతినిధి):** సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ , న్యాయశాఖల అధికారులతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న పెండింగ్ లో గల కోర్టు కేసులపై డైరక్టర్(పా ఆండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం సుధీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరక్టర్ బలరాం మాట్లాడుతూ, కంపెనీ వ్యాప్తంగా వివిధ విషయాలకు సంబంధించిన కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా పర్సనల్ మరియు లా విభాగాల అధిపతులకు సంబంధిత సిబ్బందికి ఖచ్చితమైనటువంటి ఆదేశాలు జారీ చేశారు.కంపెనీలో కోర్టు కేసులకు సంబంధించినటువంటి వివాదాల పరిష్కారం కోసం న్యాయవ్యవస్థకు సంబంధించినటువంటి సిబ్బందిని పటిష్టపరిచామని లా లో అనుభవం ఉన్నటువంటి ఆఫీసర్లనే హైదరాబాదులో నియమించుకోవడం జరిగిందని అదేవిధంగా ప్రాక్టీస్ లో ఉన్నటువంటి సీనియర్ లాయర్లని లీగల్ అడ్వైజర్ల్లగా నియమించుకున్నప్పటికీ కూడా ఇన్ని కేసులు పెండింగ్లో ఉండడం అనేది శోచనీయమని అందరికీ తెలియజేశారు. అదే విధంగా అధికారులు మరియు సిబ్బంది అందరూ కూడా పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తూ, అవసరమైతే అడ్వకేట్ ను కూడా కలిసి, ఇంతకు మునుపు వారు ప్రత్యక్షంగా కలిసి కేసులని పరిష్కారం కోసం చేసిన విధంగా ప్రయత్నం చేసేలాగా లా మరియు పర్సనల్ విభాగానికి సంబంధించిన అధికారులు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఒకవేళ కోర్టు కేసుల విషయానికి సంబంధించి నిర్లిప్తత లేదా సోమరితనం ప్రదర్శించినచో వారిపై తగిన చర్యలు తప్పకుండా తీసుకోబడతాయని, కాబట్టి అందరూ కూడా వారి యొక్క పూర్తి సాయశక్తుల ప్రయత్నించి వెంటనే మెమోలు ఫైల్ చేయడము కౌంటర్లు ఫైల్ చేయడము మరియు కోర్టు కేసులకు సంబంధించినటువంటి వకాలత్ తగిన విషయాలన్నిటిని కూడా వెంట వెంటనే సమర్పించాలని అందరికీ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వివిధ ఏరియాలలో పెండింగ్ కేసుల వివరాలు పైన ఆరా తీసి వారందరికీ కూడా సలహాలు సూచనల ను సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్ సి కె బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి హనుమంతరావు, చీఫ్ ఈఈ అండ్ సిఎస్ఆర్ శ్రీమతి కవిత నాయుడు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం లు వేణు గోపాల్ రావు, అజయ్ కుమార్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు ఎల్.తిరుపతి, సుశీల్ కుమార్, సంతోష్ కుమార్, డివై.లా మేనేజర్ ఎం.మల్లేశ్, లా ఆఫీసర్ ఉషా రాణి, పర్సనల్ మరియు న్యాయ శాఖ అధికారులు మరియు అన్నీ ఏరియా ల పర్సనల్ డిపార్ట్మెంట్ మరియు న్యాయ శాఖ కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన సమయంలో ప్రాణాలు కాపాడిన ఏరియా ఆసుపత్రి వైద్యులు

## ఆపరేషన్ జరిగిన మహిళ కు తీవ్ర అస్వస్థత కొన్ని గంటల్లో ప్రాణం పోతుందనుకుంటున్న సమయం విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న వైద్యులు... అభినందిస్తున్న ప్రజలు, కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు

**భద్రాచలం, ఆగస్టు11 (మనం న్యూస్)**: ప్రాణాపాయ పరిస్థితిలో ప్రాణాలను కాపాడటం వైద్యులు ఎప్పుడు చేస్తూనే ఉన్నారు..వీరి సేవలను ప్రజలు ఎప్పుడు గుర్తు పెట్టుకునే ఉన్నారు.. ప్రాణాపాయ పరిస్థితి అనేది రోగి ఉన్న పరిస్థితి బట్టి అప్పటికప్పుడు చేసే వైద్యం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం వేముకుంట గ్రామానికి చెందిన యాసం రుక్మిణి గత నెల 29న పాల్వంచ లో ఆపరేషన్ చేయించుకుంది. ఆపరేషన్ సక్సెస్ అయింది. వైద్యులు రుక్మిణి ని డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్లిన రుక్మిణి 1వ తేదీ ఉదయం గం 3:30 నిమిషాల సమయంలో తీవ్రమైన తలనొప్పి ,శ్వాస అధికంగా తీసుకోవటం, బిపి 70/30 ఉండటంతో పాల్వంచ వైద్యులు భద్రాచలం ఏరియా వైద్యశాలకు రిఫర్ చేశారు. భద్రాచలం ఏరియా వైద్యులు సూపర్నెంటెంట్ రామకృష్ణ, డాక్టర్ జగదీష్ పరిస్థితిని గమనించి



వెంటనే ఐసీయూలో అడ్మిట్ చేసి బిపి, ఆక్సిజన్ పెరిగేందుకు వైద్యం ప్రారంభించారు. క్లిష్టమైన పరిస్థితి ప్రాణాపాయ, వైద్యం అందించాలని ఉన్న పరీక్షలు చేసేందుకు సమయం పడుతుంది. ఫలితాలు రావడానికి కూడా సమయం పడుతుంది. వైద్యులలో ఆందోళన. వెంటనే సమస్య తీవ్రతను గుర్తించారు. ఊపిరితిత్తుల నరాల్లో రక్తం గడ్డకట్టకపోయి శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిగా మారింది .హైదరాబాద్ రిఫర్ చేయాలా ! చేస్తే పేషెంట్ పరిస్థితి విషమంగా ఉంది. ఖమ్మం వెళ్లే దారిలో ఏదైనా జరగవచ్చు. డాక్టర్ జగదీష్ పర్మోలాలజిస్ట్ ధైర్యం చేసి చికిత్స ప్రారంభించారు. సమాచారాన్ని ముందుగా డియం యచ్ఓ శిరీష ,డిసియచ్ ఓ రవిబాబు కి అందించారు. వారు అన్ని విధాలుగా సహకారాన్ని అందించారు. వెంటనే భద్రాచలం ప్రవేట్ వైద్య శాల కిమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి తేజ ,మిమ్స్ డాక్టర్ రోశయ్య లు ఫ్రీ గా ట్రీట్ మెంట్ అందించారు. ఒక మహిళ ప్రాణాలను కాపాడిన ఏరియా వైద్యశాల వైద్యులు రామకృష్ణ ,జగదీష్ ,సాయి తేజ ,రోశయ్యను పట్టణ ప్రజలు, పేషంట్ బంధువులు ,వైద్యశాఖ అధికారులు అభినందించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో వరద బాధితులకు బట్టలు, దుప్పట్లు పంపిణీ

## 20 కుటుంబాలు సిపిఐలో చేరిక
## ముంపు ప్రాంత ప్రజలను ఆదుకోవాలి
## సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**ఆళ్లపల్లి, ఆగస్టు 11 (మనం న్యూస్)**: గత 20 రోజుల కిందట భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి వచ్చిన భారీ వరదలకు సర్వం కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం పైసా సహాయం చేయకపోవడం బాధాకరమని ఇండ్లు ఎరువు బస్తాలు సమస్త సామాగ్రి కోల్పోయిన ప్రజలకు తక్షణమే సహాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని రాయపాడు, రామచంద్రయ్య గుంపు, ముత్తాపురం వరద ముప్పు ప్రాంతాలలో వరద ముంపు వల్ల నష్టపోయిన 30 కుటుంబాలకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చీరలు దుప్పట్లు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల వల్ల సర్వం కోల్పోయిన ప్రజలకు 20 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం తరపున పైసా నష్టపరిహారం చెల్లించలేదని ప్రభుత్వం తక్షణమే వారికి తగిన సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చాట్ల బుచ్చయ్య కిన్నెరసాని వాగులు కొట్టుకుపోయి మరణించగా అతని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మర్కోడు గ్రామంలో సుమారు 20 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆళ్లపల్లి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, వార్డు సభ్యులు రేసు సురేందర్, ఆళ్లపల్లి మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, కొమరం హనుమంతరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి మండరోజు ప్రశాంత్, మండల నాయకులు ప్రేమ ఇమ్మానియేల్, గుంతోజు శివ,మలిపెద్ది లాజర్, సూర్యనారాయణ, నరసింహారావు, తాటి స్వరూప, గొగ్గెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గొత్తి కోయ గ్రామాలను పరిశీలించిన సీఐ శివప్రసాద్

**కరకగూడెం ఆగస్టు 11 (మనం న్యూస్)**: ఏడుల్ల బయ్యారం సిఐగా బాధ్యతలు తీసుకున్న తర్వాత కరకగూడెం మండల పరిధిలోని గొత్తి కోయ గ్రామాలను సిఐ శివప్రసాద్ ఎస్ఐ రాజారామ్ సిబ్బందితో కలిసి గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ. ఆదివాసీలు ఎటువంటి సమస్యలు ఉన్న పోలీసుల దృష్టికి తీసుకురావాలని మీకు అండగా పోలీస్ శాఖ ఎప్పుడు ఉంటుందని తెలిపారు. గుత్తి కోయ గ్రామంలో ఉన్న యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చదువు ఆటల పట్ల మక్కువ పెంచుకోవాలని చదువుకునే వారికి పోలీస్ శాఖ ఎప్పుడూ తోడుంటుందని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనుమానితులు ఎవరైనా తారాసపడితే తమ దృష్టికి తీసుకురావాలని లేదా 100 నెంబర్ కు సమాచారం అందించాలని ఆయన కోరారు. గిరిజన ప్రజలకు



పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. అసాంఘిక శక్తులు తీవ్రవాదులు సమాజానికి హానికరం కలిగిస్తారని వారికి దూరంగా ఉండాలని మన కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ పోలీసులు పోలీసు సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విధులలో మరణించిన హోంగార్డ్స్ ఆఫీసర్స్ కుటుంబాలకు అండగా ఉంటాం

## ఎస్పీ డాక్టర్ వినీత్ జి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 11 (మనం ప్రతినిధి)** : జిల్లాలో హోంగార్డు ఆఫీసర్స్ గా పని చేస్తూ సర్వీస్లో ఉండగానే వివిధ అనారోగ్య సమస్యలతో మరియు రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని ఈ రోజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు. గడిచిన కాలంలో వివిధ రకాల సమస్యలతో మరణించిన హోంగార్డు ఆఫీసర్స్ యొక్క కుటుంబ సభ్యులను ఎస్పీ కార్యాలయానికి పిలిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలు కనుగొని పిల్లల చదువుకి సంభందించిన వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మరణించిన హోంగార్డ్ ఆఫిసర్స్ కుటుంబాలకు ఎలాంటి సహాయం కావాల్సినా తమను స్వయంగా సంప్రదించవచ్చని తెలియయజేశారు. ఈ సందర్బంగా తమను గుర్తించి సమస్యల గురించి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపిన ఎస్పీకి మరణించిన హోంగార్డ్ ఆఫీసర్స్ కుటుంబ సబ్యులు ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి(ఏఆర్) ఈ.విజయబాబు, రిజర్వ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (హోం గార్డ్స్) ఓ.సుధాకర్ రావు,జిల్లా హోంగారడ్స్ అసోసియేన్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కనితి లక్ష్మణరావు వర్ధంతి సభలు జరపండి

## మాజీ జెడ్పీటిసి గుండు శరత్

**భద్రాచలం, ఆగస్టు11(మనం న్యూస్)**: ఆదివాసి ప్రాంతాల్లో స్వయంపాలనకై మా ఊర్లో మా రాజ్యం స్థాపన దిశగా స్ఫూర్తివంతమైన పోరాటాలు నిర్వహించాలని,అమరజీవి కణితి లక్ష్మణరావు వర్ధంతి సభలు నిర్వహణ చేయాలని తద్వారా మాత్రమే మన ఘన నివాళి అర్పించాలని భద్రాచలం మాజీ జడ్పిటిసి గుండు శరత్ అన్నారు. శుక్రవారం నాడు జరిగిన భద్రాచలం ఆదివాసి సేన మండల కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జీవన పర్యాంతరం అమరజీవి కణితి లక్ష్మణరావు గిరిజన సమస్యల పట్ల, గిరిజన చట్టాల అమలు కోసం అలుపెరగని ప్రజా ఉద్యమాలు నిర్వహించారని,రానున్న యువతరానికి మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. జల్ జమీన్ జంగల్ స్ఫూర్తి పొంది ఏజెన్సీలో సహజ వనరులపై అధికారం ఆదివాసులకు ఉండాలని తపించిన వ్యక్తి లక్ష్మణరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు12వ తేదీ నుండి మూడు రోజులపాటు'మావే నాటే మావే రాజ్ ' పేరుతో వర్ధింతి సభలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసేన మండల కన్వీనర్ సనప ప్రశాంత్ ఆదివాసి సేన నాయకులు చింతా అరుణ, తదితరులు పాల్గొన్నారు రాదా, కొరస రాము, కాటేబోయిన వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..



# నూతన 108 వాహనం తనిఖీ

## ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్

**ఆళ్లపల్లి, ఆగస్టు 11 (మనం న్యూస్)** : మండల కేంద్రానికి నూతనంగా అందుబాటులోకి వచ్చిన 108 వాహనాన్ని ఉమ్మడి జిల్లా పీఎం భూమ నాగేందర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా 10 వాహనానికి సంబంధించిన వైద్య పరికరాలు ఆక్సిజన్ సిలిండర్ రోగులను తరలించేందుకు సంబంధించిన స్ట్రక్చర్ పనితీరును పరిశీలించారు. రోడ్డు, ఇతరత్ర ప్రమాదాలకు గురయ్యే వారిని వ్యాధుల బారిన పడిన వారిని తక్షణమే తరలించేందుకు 108 వాహనాన్ని 24 గంటలపాటు మండల ప్రజలకు అందుబాటులోనే ఉంచడం జరుగుతుందని 108 సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏజెన్సీ గిరిజన మారుమూల మండలాలలో నెలలో రెండుసార్లు వాహనం తనిఖీ నిర్వహిస్తూ వాహనంలోని మెరుగని పరిస్థితిని పరిశీలించడం వాహనం కండిషన్ ను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. 108 వాహనంలో నిధులు నిర్వహిస్తున్న వాహన పైలట్ అని తీరుని పరిశీలించి అభినందిచరు వారికి ఇంకా మెరుగైన శిక్షణలు మెలకువలను రోగుల పట్ల వ్యవహరించే విధానాన్ని వివరించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్లిట్ కోఆర్డినేటర్ సాయి కిరణ్ 108 సిబ్బంది ఈఎంటి భాగ్యమ్మ పైలట్ పరమ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పంద్రాగస్టు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, ఆగస్ట్ 11(మనం ప్రతినిధి):** పంద్రాగస్టు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి. లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్. స్టేడియంలో చేపట్టనున్న పంద్రాగస్టు ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15న నిర్వహించే వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొంటున్నందున ఎన్.టి.ఆర్. స్టేడియం లో మైక్, స్టేజి ఏర్పాట్లు ఘనంగా చేపట్టాలన్నారు.ఉదయం 10-30 గంటలకు జాతీయ పతావిష్కరణ చేయనున్నారని తెలిపారు.వి.ఐ.పి., స్వాతంత్ర్య సమరయోధులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా పాత్రికేయులకు, అవార్డ్ గ్రహీతలు కొరకు ఒక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు, విద్యార్థులు కూర్చునే విధంగా సరిపడ కుర్చీలు గ్యాలరీలో వేయించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జిల్లాలో చేపడుతున్న అభివృద్ధిని మంత్రివర్యులు తమ సందేశం వినిపిస్తారని అనంతరం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేస్తామన్నారు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. బారి కేడింగ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు ప్రదర్శన, అనంతరం శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. స్టాల్ ల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రదర్శనశాలలో ఏర్పాటుచేసిన పథకాలపై నిర్వాహకులకు అవగాహన ఉండాలని కలెక్టర్ తెలియచెప్పారు.ఇంటింటా ఇన్నివేటర్ కు స్టాల్ లను కేటాయించాలన్నారు సుమారు 300 మంది విద్యార్థులు ప్రజలు కూర్చునేందుకు ఏర్పాట్లు చేయాలని తిలకించేందుకు స్క్రీన్ ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ అదనపు ఎస్పి చెన్నయ్య జడ్పీ సీఈఓ రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య ఆర్డీవో అలివేలు పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తాసిల్దార్ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే పద్మశాలీల అభివృద్ధి

## – వరల్డ్ వీవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మునుకుంట్ల రమేష్




**తొర్రూరు ఆగస్టు 11 (మనం న్యూస్):**ఐక్యతతోనే పద్మశాలీల అభివృద్ధి సాధ్యమని వరల్డ్ వీవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు, మహార్దశ ఎన్ఆర్ఐ మునుకుంట్ల రమేష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని పద్మశాలి భవన్ లో శుక్రవారం నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్నారై రమేష్ మాట్లాడుతూ....పద్మశాలీల విద్యా , ఉద్యోగ రంగాల్లో రాణించేందుకు డబ్ల్యూడబ్ల్యూఓ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయంగా పద్మశాలీలు గుర్తింపు పొందాలని, చేనేత వస్త్రాలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. జీవనం కోసం వృత్తిని నమ్ముకొని బతుకుతున్న పద్మశాలీలు సరైన ఉపాధి కరువై ఆర్థికంగా చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.పద్మశాలీలు ఐక్యంగా ఉండాలని, సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. చేనేత, పవర్లూం కార్మికులకు ఉపాధి చూపేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ చీరలు, ఆర్వీఎం, ప్రభుత్వ ఆర్డర్లను అందిస్తున్నారన్నారు.చేనేత రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పద్మశాలీల అభివృద్ధికి చేయూత మిత్ర వంటి పథకం ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ ఆర్థిక సాయం అందిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పద్మశాలి సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యం లభిస్తుందని చెప్పారు. పద్మశాలీలు క్రమ శిక్షణ, ఐక్యతతో ముందుకు సాగాలని అన్ని రాజకీయ పార్టీల నుంచి గుర్తింపు పొందాలని రాజకీయంగా అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. పద్మశాలీలకు చేనేత బీమా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పెండెం రమేష్, చేనేత క్లబ్ ప్రతినిధి వేముల భార్గవ, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం ఈశ్వర్, మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు, మండల ప్రధానకార్యదర్శి కస్తూరి పులెందర్, మండల పోపా కోశాధికారి జంజిరాల రవీందర్, మండల ఉపాధ్యక్షులు పెండెం ఉప్పలయ్య, మండల యువజన ప్రధానకార్యదర్శి పెండెం ప్రేమ్ కుమార్, మండల యువజన కోశాధికారి ఎన్నం వెంకట్, పట్టణ అధ్యక్షుడు రేగొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి జిల్లా సదాశివుడు, ప్రతినిధులు బూర పరమేష్, గౌరి శ్రీనివాస్, వెలిగేటి నాగేందర్, మోతె విక్రమ్, వెలిగేటి సత్యం, వెలిగేటి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**పెద్దవంగర, ఆగస్టు 11, (మనం న్యూస్)**,మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన బొమ్మెర ఉపేందర్ కడుపునొప్పి భరించలేక ఉరివేసుకొని దుర్మరణం పాలయ్యాడని తన తల్లి పోలీసులకు తెలిపారు, కేసు నమోదు చేసి, పోస్టుమార్టం పంపామని, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

# మండల బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్



**డోర్నకల్, ఆగస్టు 11 (మనం న్యూస్) :** జిల్లా బిజెపి తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా మండలంలోని బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన ప్రభుత్వ మాటలు కోటలు దాటాయే తప్ప నిరుద్యోగులకు భృతి అందలేదని, దానికై శాంతియుతంగా డిమాండ్ చేస్తాఉంటే బిజెపి నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు, అరెస్ట్ అయిన వారిలో డోర్నకల్ మండల అధ్యక్షులు బసాని నగేష్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ గిరిజన మోర్చా గణేష్ సీనియర్ నాయకులు తోట అప్పారావు మండల ఉపాధ్యక్షుడు సుదర్శనం.

# మానవత్వం చాటుకుంటున్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



**డోర్నకల్, ఆగస్టు 11(మనం న్యూస్) :** సిరోల్ మండలానికి చెందిన గంగాధర్ శ్రీనివాస్ అనే వ్యక్తి 24 గంటల నొప్పితో బాధపడుతుండగా వారి పరిస్థితిని తెలుసుకొని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తన సొంత హాస్పటల్ కు పిలిపించుకొని ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడారని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ లీడర్ డి.వీరన్న(వీరు) తెలియజేశారు. డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ డోర్నకల్ నియోజకవర్గంలో ఎంతోమంది పేద ప్రజలకు తన నమ్ముకున్న కార్యకర్తలకు ఏలాంటి అనారోగ్య పరిస్థితులు వచ్చినా కూడా ఆపదలో ఆదుకుంటూ కాపాడుతున్న మానవతావాది, ఇలాంటి నాయకుడు దొరకడం డోర్నకల్ నియోజకవర్గం ప్రజల అదృష్టమని ఆయనకు రుణపడి ఉంటారని ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నేటి నుండి ఎమ్మెల్యే విస్తృత పర్యటన



**డోర్నకల్, ఆగస్టు 11(మనం న్యూస్) :** డోర్నకల్ మండలంలో శుక్రవారం నుండి ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటన ప్రారంభిస్తున్నారని తెరాస మండలాధ్యక్షులు నున్న రమణ తెలిపారు. మనం రిపోర్టర్ తో ఆయన మాట్లాడుతు... శుక్రవారం చిల్కోయలపాడు గ్రామం నుండి ఈ యాత్ర ప్రారంభించి ఈ నెల 19న అహ్మద్నగర్ గ్రామ పర్యటణ తో ముగుస్తుందని వివరించారు. రెండు రోజుల వ్యవది తర్వాత పట్టణంలో ఈ పర్యటన కోనసాగుతుందన్నారు. మండలంలోని బీఆర్ఎస్ గ్రామాధ్యక్ష కార్యదర్శులు, సర్పంచులు, పార్టీ అనుబందం సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,వివిద శాఖల అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమాని విజయవంతం చేయాలని కోరారు. మార్కెట్ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, ఎంపీపీ బాలు నాయక్, మున్సిపల్ చైర్మన్ వాంగుడోత్ వీరన్న,వైస్ చైర్మన్ కోటిలింగం,సోసైటి అధ్యక్షులు బిక్షం రెడ్డి, నాయకులు సత్తి రెడ్డి,రాంనాథం, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

# రెడ్యానాయక్ విస్తత పర్యటన

## ప్రజల రుణం తీర్చుకుంటా : నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాజకీయ రిటైర్మెంట్ తీసుకుంటానని హామీ



**డోర్నకల్ , ఆగస్టు 11(మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం డోర్నకల్ మండలంలోని చిలుకొయ్యలపాడు, అంధనాలపాడు,దుబ్బగడ్డ తండా, కొత్త తండా,శీతల తండా,మోదు గడ్డ తండా,మన్నెగూడెం, గ్రామపంచాయతీలలో డోర్నకల్ ఎమ్మెల్యే డీ.ఎస్.రెడ్యా నాయక్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ చివరిసారిగా ఎమ్మెల్యేగా తిరిగి గెలిపిస్తే మిగులు అభివృద్ధిచేసి రాజకీయ రిటైర్మెంట్ తీసుకుంటానని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తన మనసులోని మాటను తెలియజేశారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా రూ.1 కోటి విలువ చేసే సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు సంక్షేమ పథకాలు అందించాలని తలంపుతో మే 10న నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా ఇటీవల కెసిఆర్ తో కలిసి నియోజకవర్గ సమస్యల గురించి విస్తృతంగా స్పందించి ఆయన అభివృద్ధి పనులకు మరో 200 కోట్లు ల రూపాయలు కేటాయించారన్నారు ఇందులో భాగంగా నియోజకవర్గంలో 10 కోట్లతో సిసి రోడ్లు ఉమ్మడి కురవి మండలం అభివృద్ధికి రూ.5 కురవి గ్రామం నుండి మొగలిచెర్ల గ్రామం వరకు డబల్ రోడ్ల కోసం రూ.10 కోట్లు, కురవి నుండి రాంపురం గ్రామానికి రూ.4కోట్లు కేటాయించామన్నారు. ఉల్లేపల్లి మన్నెగూడెం గ్రామ సమీపంలోని ఆకేరు వాగు పై రూ.15 కోట్లతో నూతన బ్రిడ్జి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో లింకు రోడ్లకు రూ.30కోట్లు నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని తండా దళిత వాడల్లో 2500 డబుల్ బెడ్ రూమ్ నిర్మాణానికి రూ 75 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు మరిపెడలో100 వద్ద పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ 50 కోట్లు నరసింహ పేటలో సిహెచ్ ఆసుపత్రి డోర్నకల్ లో జూనియర్ కాలేజ్ నిర్మాణానికి అనుమతులు లభించాయన్నారు మోదుగడ్డ తండా నుండి బ్రిడ్జి నిర్మాణానికి రూ 25 కోట్లు నిధులు కేటాయించేందుకు సీఎం సానుకూలత తెలియజేశారన్నారు మోదుగడ్డ తండా నుంచి ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం గ్రామం వరకు ఆకేరుపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ 25 కోట్లు నిధులు కేటాయించేందుకు సీఎం కేసీఆర్ అనుకూలత తెలిపారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలు నాయక్,జడ్పిటిసి కమలా రామనాథం,బి.ఆర్.ఎస్.పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, రైతు సంఘం మహిళా అధ్యక్షురాలు హైమావతి, మానుకోట మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, సొసైటీ అధ్యక్షులు బిక్షం రెడ్డి, గొర్ల సత్తిరెడ్డి, పెద్ది వెంకన్న, బొజ్జ నాయక్,రమేష్, మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ విజయ పాల్ రెడ్డి, నీలా, నంద్యాల, నాగమణి మధు, సర్పంచులు మోహన్ జువ్వాజీ రాంప్రసాద్, సామినేని సతీష్, చగర్లమూడి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు హరీష్ నాయక్, లచ్చు నాయక్, ఉడుగుల వీరన్న,బోయినపల్లి రంజిత్, సందీప్, వెంకన్న, పాల్గొన్నారు

# శాస్త్రీయ ఆలోచనలకు కేరాఫ్ మువ్వా కవిత్వం..

## నేడు మువ్వా పద్మావతి,-రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవం 4 పుస్తకాలు ఆవిష్కరణ



కవి కావాలంటే ముందు కమ్యూనిస్టు కావాలంటాడు శ్రీశ్రీ. మువ్వా శ్రీనివాసరావు గారు ముందు కమ్యూనిస్టు అయ్యాకనే కవి అయ్యాడు. అందుకే ఆయన కవిత్వంలో ఆర్థిక అసమానతలపై విరుచుకపడే తత్వం ఉంటుంది. సామాజిక పెడధోరణులపై కత్తిదూసే వాక్యాలు ఉంటాయి. మారుతున్న మనిషి గుణాన్ని ఎత్తిచూపే ధోరణి ఉంటుంది. మనిషిని మనిషి చేసే సూచన ఉంటుంది. మనిషి మొక్కలైతే బాగుండు అనే కోరికా ఉంటుంది. మనిషి కంటే మొక్కలే నయమంటారు మువ్వా గారు. మొక్కలు చిగురిస్తాయి, ఎదుగుతాయి, మారాకులు వేస్తూ మనుగడ సాగిస్తాయి... మనిషి మాత్రం తెగిపోవడం, తెంపుకోవడం తప్ప చిగురించడం తెలియని వ్యక్తి. అందుకే మనిషిని మనిషిగా చేయడానికి ఎవరైనా నాలుగు కవితా వ్యాక్యాలు ఇస్తారా...అంటూ ప్రశ్నిస్తూ అభ్యర్థించాడు...

మువ్వా మొదటి కవితా సంపుటి సమాంతర ఛాయలు' పుస్తకంపై ప్రజాశక్తిలో నేను సమీక్ష చేయడం ద్వారా ఆయనతో నాకు పరిచయం ఏర్పడింది. ఆయన కవిత్వంలోనూ ఆయన మాటల్లోనూ అనేక పదప్రయోగాలు కనిపిస్తాయి. అలతి అలతి పదాల్లో అనంతమైన అర్థానిచ్చే కవిత్వం ఆయనకే సాటి.







విద్యావేత్తగా పరిచయం ఉన్న మువ్వాతో తొలుత ప్రత్యక్ష అనుబంధమేమి లేదు. ఖమ్మంలో అక్షరాలతోవ సాహిత్య సంస్థను నెలకొల్పినప్పుడు ఆయన ఇచ్చిన స్ఫూర్తి మరువలేనిది. అక్షరాలతోవకు బీజం మేం వేసినా మనుగడకు ఎనలేని సహకారం అందించింది మువ్వా గారే. కవిత్వాన్ని రాయడమే కాదు పోషించడం కూడా ఆయన నుండి నేర్చుకున్నదే. వర్ధమాన కవులతో పాటు విద్యార్థుల్లోనూ కవిత్వాన్ని నింపడం ద్వారా వారిలో ప్రశ్నించే తత్వాన్ని నేర్పినవాళ్లమవుతామనే ఆయన ఆలోచనకు అనుగుణంగా అక్షరాలతోవ విద్యార్థులకు వర్క్‌షాపులు నిర్వహించి సఫలీకృతమైంది.

మువ్వా కలం నుండి సమాంతర ఛాయలు, సిక్స్ ఎలిమెంట్ తర్వాత వచ్చిన సంపుటి వ్యాక్యాంతం. వాక్యం రసాత్మకం కావ్యం అన్నాడు విశ్వనాథుడు. వాక్యాంతం కవిత్వం అన్నాడు మువ్వా. వాక్యం అంతమవుతుందంటే భావం అంతం కావడం, భావం అంతం కావడం అంటే కవిత్వం మొదలు కావడం విశ్వనాథుడి మాట. వాక్యం అంతమైనచోట కవిత్వం మొదలవుతుందనేది మువ్వా భావన.

'వ్యాక్యాంతం'లో ప్రశ్న ఉంది. ఆవేదన ఉంది. ఆర్ధ్రత ఉంది. పరిష్కారమూ ఉంది. ' **త్యాగధనులంతా నింగిలోంచి తొంగి చూడాల్సిందేనా.../ పెత్తనం మారనప్పుడు...'** అంటూ 'ప్రజల స్వామ్యమెప్పుడు..?' అని కవితలో ప్రశ్నిస్తూ ముందుచూపును చెబుతున్న తీరు అర్థవంతమైంది.

**' విడివడటం నేరమేమీ కాదు**<br>
**వేర్పాటే విముక్తీ కాదు...'** అంటూ

ప్రపంచ పేదలంతా ఏకం కావాల్సిందే...అంటూ పై పొరల భ్రమలు ఎప్పుడైనా తొలగిపోతాయి....మారు వేషాల్లో ఎంతో కాలం నిలబడలేమని చెబుతున్న విధానం ఆలోచింపచేస్తుంది.

బంధుత్వ వైరుధ్యాల గురించి గొప్పగా చెప్పారు 'మనోవేషం' కవితలో.

**' ఏ పాత్ర పోషించాల్సి వచ్చినా**<br>
**తల్లి ప్రేమనే పంచుదాం... '**

అంటూ మనోవేషాల వల్ల సమాజంలో జరుగుతున్న వైరుధ్యాలను వివరించారు. ఎవడో రాసిన స్క్రిప్టును/ ఎంతకాలం వల్లె వేస్తూ ఉందాం...అంటూ మనకు మనంగానే ఉండాలని చెప్పడం బాగుంది.

అబద్ధం అందంగా ఉంటుందంటారు. చాలా మంది చేస్తున్న పని ఇదే. అందుకే మువ్వా గారు...ముందు చేయాల్సింది..! కవితలో ఇలా అంటారు...

**'ముందు అక్షరాన్ని అబద్ధం చెయ్యి**<br>
**అందంగా కనబడడం మొదలవుతుంది...'**

శాస్త్రీయత కనిపించని చోట, మూఢత్వం మసలే చోట చాలా అక్షరాలు అందంగానే కనిపిస్తాయి. అబద్ధాన్ని జోడు చేయడం వల్లనే ఇది సాధ్యం. అందుకే వాస్తవికతను తొక్కి పట్టడం పెట్టుబడిదారీ సమాజంలో సహజం. ప్రజలను భ్రమల్లో ఉంచుతూ పెట్టుబడిదారులు అందమైన అక్షరాలను వదులుతున్న అసమాన సమాజాన్ని మనం చూస్తున్నాం. అందుకే మువ్వా గారు లోకరీతిని ఆ కవితలో చూపెట్టారు.

పెన్ కవితలో కొంతమంది కవుల వేషాలను వర్ణించారు.

**'ఇప్పుడు రాయడానికి**<br>
**కవి పెన్నులో ధైర్యం ఆవిరైపోయింది...'**

అరువు కంఠాలు తెచ్చుకున్నప్పుడు, మాటలు అల్లడం తెలుసుకున్నప్పుడు ఇలాంటివి జరుగుతుంటాయి. రాయబడని కవి గుండెలలో కానరాని కావ్యాలెన్నో...అన్నాడు దాశరథి. రాజ్యం బరితెగించినప్పుడు కవుల గొంతులు ఒక్కోసారి మూగపోవచ్చు. కానీ అంతిమంగా కవులు ప్రజల పక్షాన నిలబడతారనడంలో సందేహం లేదు. రాజ్యానికి బానిసలైనప్పుడు వారి పెన్నుల్లో ధైర్యం ఆవిరైపోతుందనేది నిస్పష్టం.

**' ఎప్పుడైనా ఎవరైనా**<br>
**నీకేముందంటే**<br>
**నాకో ఊరుందని**<br>
**మురిపెపు గర్వంతో చెబుతుంటాను...'**

నిజంగానే మువ్వా గారు వారి ఊరు లంకపల్లిని అమితంగా ప్రేమిస్తారు. ప్రతి ఏడాది అక్కడ అప్యాయంగా గడుపుతుంటారు. మువ్వా గారే కాదు...ప్రతి ఒక్కరూ తమ సొంత ఊరిని ప్రేమిస్తుంటారు. కానీ ఎవరూ ఇంత అందంగా తన ఊరు గురించి చెప్పుకోరు. ఊరిలోకి అడుగు పెడితే ఒక్క చోటనే పెరిగి ఫలాలు ఇస్తున్న వృక్షాలు పలుకరిస్తుంటాయని, నాన్న భుజాన ఎక్కి రారాజులా ఫోజు కొట్టే పసితనపు మురిపాలు గుర్తుకొస్తాయని చెప్పడం బాగుంది. ఊరంటే వేయి తనువుల అమ్మతనం, లక్ష బతుకుల కమ్మదనం అంటూ వర్ణించడం బాగుంది.

**' ఎక్కడో ఏదో అవుతుంది**<br>
**ఇక్కడికొచ్చి**<br>
**భావాలను ఇజాలతో తూకమేస్తారెందుకో...'**

ఏమైంది కవితలో మువ్వా గారు బలమైన ప్రశ్న వేశారు. ప్రస్తుత సమాజంలో ఓ బలమైన శక్తి మనుషుల్ని చీలకలు చేస్తోంది. ఆడ, మగ, కులం, మతం, ప్రాంతీయత ఇలా అనేక రకాల మాయలో పడి మనిషి మాయమైపోతున్నాడు. అందుకే ఏమైంది కవితలో మువ్వా గారు ఆవేదనను చెబుతూనే ఆ శక్తిని నిర్మూలించాల్సిన ఆవశ్యకతను నొక్కివక్కానించారు.

**' ఏదో పెద్ద శబ్ధం వచ్చిందని**<br>
**ఆకాశం**<br>
**చేతి దీపంతో బయటకొచ్చి చూస్తుంది**<br>
**అచ్చం మా అమ్మలా**

**అమ్మ పొద్దుపోయి**<br>
**వస్తానన్న నాన్న కోసం**<br>
**ఆకాశం**<br>
**దాహంతో అలమటిస్తున్న**<br>
**నేల కోసం...**

అద్భుతమైన కవిత. ఆకాశాన్ని అమ్మతో పోలుస్తూ చెప్పడం అద్వితీయం. నాన్న కోసం ఎదరు చూసే అమ్మలా నేలమ్మ కోసం ఆకాశం అలమటిస్తుందని వర్ణించడం బాగుంది.

ఇలా చెప్పుకుంటూ పోతే 'వాక్యాంతం'లో ప్రతి అక్షరం అమూల్యమైంది. ప్రతి పదం అర్థవంతమైంది. ప్రతి వాక్యం ప్రయోజనాన్ని నింపుకుంది. ఇలాంటి కవితలు రాయడంలో మువ్వాగారు ఆయనకు ఆయనే సాటి. మొదలేసినప్పటి నుండి ఏకబిగువుగా చదివించడం ఆయన కవిత్వంలో ఉన్న మరో మజా. ఎక్కడిక్కెడి నుండో పదాలను ఏరుకొచ్చి సాహ్యిత మాల కట్టడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. అంతరాలను రూపు మాపడానికి చేతనంత ప్రయత్నం చేస్తుంటారాయన. అందుకే కవిత్వాన్ని పట్టుకున్నారు. నాలుగు పదాలతో, ఐదు వాక్యాలతో నిత్యం సమాజానికి ఆపరేషన్ చేస్తుంటారు.

మువ్వా గారి కవిత్వం లాగానే ఆయన వ్యక్తిత్వం కూడా ఉంటుంది. నిత్యం మార్పు గురించి ఆలోచిస్తుంటారు. తపనపడుతుంటారు. సైన్స్ చదివిన విద్యార్థి కాబట్టి సైన్స్‌ను కవితల్లోకి చొప్పిస్తూ దాని ప్రత్యేకతను చాటుతుంటారు. సాహిత్య సంస్థలకు ఆయన ప్రోత్సాహం వర్ణించలేనిది. ముఖ్యంగా మా అక్షరాల తోవకు వెన్నుముకలా నిలిచారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాల తోవ వర్ధమాన కవుల నోళ్లల్లో నానుతుందంటే ఆయన ప్రోత్సాహం వల్లనే. రాయడంలోనూ, రాసింది అనుసరించడంలోనూ ఆయనకు ఆయనే సాటి.

**మనల్ని మనం తెలుసుకోవడానికి**<br>
**ఇంకేదో కావాలి**<br>
**వాక్యం వెలుగులా ఉండదు**<br>
**కానీ**<br>
**అన్నిటినీ దృశ్యమానం చేస్తుంది**<br>
**కానీ**<br>
**పెదవుల నుండి**<br>
**ఇప్పుడా వాక్యాన్ని**<br>
**ఎవరో దొంగిలించుకుపోయారు...**

ఇప్పుడా వాక్యం వెతికే పనిలో మువ్వా గారు ఉన్నారు. అందుకే తన కలానికి నిత్యం పదునుపెడుతూ పరుగులు తీయిస్తుంటారు. అసమాన సమాజాన్ని చీల్చి చెండాడుతూ పురోగమన దృశ్యానికి స్వాగతం పలుకుతూ శాస్త్రీయ ఆలోచనలను రేకెత్తిస్తూ ఆయన కలం నిత్యం పరుగెత్తాలని, ఎన్నో కావ్యాలు అందించాలని కోరుకుంటూ....మువ్వా గారికి ప్రత్యేక అభినందనలు...

**– నామా పురుషోత్తం, సీనియర్ జర్నలిస్ట్**<br>
**అక్షరాల తోవ నిర్వాహకులు, ఖమ్మం. 98666 45218**